RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే QUICK TODAY

బుధవారం 02 ఏప్రిల్ 2025 quicktodaynews.com



## సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలాన్ని వెంటనే ఆపాలి..

**యూనివర్సిటీ విద్యార్థులు, నాయకుల పై పెట్టిన కేసులను వెంటనే కొట్టివేయాలి.**

**ప్రజా పాలనలో కూడా అక్రమ అరెస్టులు తప్పవా...**

**తొర్రూర్ లో సిపిఎం నాయకుల అక్రమ అరెస్టు**



**తొర్రూరు ఏప్రిల్ 01(క్విక్ టుడే న్యూస్)**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలం పాటను వెంటనే నిలిపివేసి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం తొర్రూర్ మండల కేంద్రంలో సిపిఎం పార్టీ నాయకులను,ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం జరిగింది.ఈ అక్రమ అరెస్టులను ఖండించాలని వారు అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను ప్రభుత్వం అమ్మకానికి పెట్టే ప్రయత్నాలను విరమించాలని, సోమవారం జరిగినటువంటి యూనివర్సిటీ విద్యార్థుల పోరాటంపై పోలీసుల పైశాచికత్వాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ప్రజా పాలనలో కూడా యూనివర్సిటీ భూములు అమ్ముకునే పరిస్థితి తప్పడం లేదని వారు ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు. హెచ్ యుసి యూనివర్సిటీ భూమిని వేలం పాట ద్వారా అమ్మకానికి పెట్టడం చాలా దురదృష్టకరమని,సోమవారం విద్యార్థులను విద్యార్థి సంఘ నాయకులను అరెస్టు చేయడం, మంగళవారం రోజు అర్ధరాత్రి నుంచి సిపిఎం పార్టీ నాయకులు ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులను ముందస్తు గా అక్రమ అరెస్ట్ చేయడం ప్రభుత్వ పిరికిపంద చర్య అని వారు అన్నారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం భూముల వేలం ఆపి విద్యార్థి సంఘం నాయకుల పై పెట్టిన కేసులను ఎత్తివేసి, అరెస్టు చేసిన వారందరిని బేసరత్తుగా వెంటనే విడుదల చేయాలని లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అందరినీ కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహించడానికి కూడా వెనకాడమని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎండి యాకుబ్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు అమీర్ ఎస్ఎఫ్ఐ తోరూర్ మండల అధ్యక్షులు కళ్యాణి ఆకాష్, మండల ఉపాధ్యక్షులు మహేష్ తదితరులు పాల్గొన్నారు..

## తొర్రూర్‌లోనే వంద పడకల ఆసుపత్రి నిర్మించాలి

**ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందించిన వామపక్ష పార్టీల నాయకులు**



**తొర్రూర్ ఏప్రిల్ 01(క్విక్ టుడే న్యూస్)**

హైదరాబాద్, వరంగల్ ఖమ్మం, మహబూబాబాద్ నర్సంపేట, సూర్యాపేట ప్రాంతాలకు వెళ్లేందుకు ఒక జంక్షన్ గా ఉన్న తొర్రూర్ ప్రాంతం దినదిన అభివృద్ధి చెందుతూ ఒక ప్రత్యేకతను సాధించుకున్న తొర్రూరు పట్టణాన్ని అభివృద్ధి చేసేందుకు గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి, మండల స్థాయి నుంచి డివిజన్ స్థాయి వరకు ఎన్నో వ్యయ ప్రయాసల కోర్చి పట్టణ కేంద్రాన్ని అభివృద్ధి చేసుకోగలిగాము కానీ అందుకు అనుగుణంగా రిజిస్టర్ ఆఫీస్,ఎస్టిఓ ఆఫీస్,ఫైర్ స్టేషన్ వంటి ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేసుకోలేకపోతున్నాం దీనికి కారణం ఏదైనా ప్రస్తుత పాలకుల గత పాలకుల అనేది బేరిజ్ వేసుకోకుండా పట్టణ అభివృద్ధికి అత్యంత ప్రధానమైన ప్రజలకు అవసరమైన వంద పడకల ఆసుపత్రిని పట్టణ కేంద్రంలో నెల కొల్పకుండా వేరేచోట నిర్మించడం పట్టణ అభివృద్ధిని కుంటుపరచడమే అవుతుందని వామపక్ష పార్టీల నాయకులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ఇందులో భాగంగానే వంద పడకల ఆసుపత్రి తొర్రూరు పట్టణానికి ప్రభుత్వం మంజూరి చేయడంతో దాన్ని వేరే ప్రాంతంలో నిర్మించకుండా పట్టణ ప్రాముఖ్యతను బేరిజు వేసుకొని ప్రజలకు అందు బాటులో ఉండే విధంగా పట్టణ కేంద్రంలో నిర్మించాలని అందుకు అనుగుణంగా ప్రభుత్వ భూమి సరిపడా లేకపోతే ప్రవేటు భూమిని కొనేందుకు నిధుల కొరత ఉంటే వామపక్ష పార్టీలు జోల పట్టుకొని నిధులు వసూలు చేసి తమ వంతు సహకారాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నామని ఎలాగైనా పట్టణ కేంద్రంలోనే వంద పడకల ఆసుపత్రి నిర్మించాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని వామ పక్ష పార్టీల నాయకులు పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డికి అందించారు. అనంతరం సిపిఐ రాష్ట్ర నాయకులు తమ్మెర విశ్వేశ్వరరావు, సిపిఎం జిల్లా నాయకులు బొల్లం అశోక్, మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి ముంజపల్లి వీరన్న, న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఊడుగుల లింగయ్య లు మాట్లాడుతూ. తొర్రూరు ప్రధాన రహదారిపై డ్రైనేజీని నిర్మాణాన్ని పూర్తి చేస్తూ కరెంటు పోల్స్ తొలగించాలని రోడ్డు నుండి డ్రైనేజీ వరకు సిసి రోడ్డు నిర్మించాలని అన్నారు. మినీ ట్యాంక్ బండ్ పనులు జరగక పోవటం తో వాటి నిర్మాణానికి వచ్చిన నిధులు మురిగిపోతున్న, ప్రభుత్వం స్పందించకపోవడం సరి కాదన్నారు.అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టి ఇల్లు లేని వారికి నివాసాన్ని కల్పించాలని అన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి డివిజన్ కేంద్రమైన తోరూరులో వివిధ ప్రభుత్వ కార్యాలయాలు ముఖ్యంగా ఎస్ టి ఓ, ఫైర్ స్టేషన్,ఇరిగేషన్ ఆఫీస్ తో పాటు మినీ స్టేడియం, బాలికల హై స్కూల్, పాలిటెక్నిక్ కాలేజ్ లు తదితర ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు రైతులకు అంతర్గత రోడ్ల నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని అన్నారు. ఆర్డీవోకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అంద జేశారు. దీనిపై స్పందించిన ఆర్డీవో మీ డిమాండ్ల ను జిల్లా కలెక్టర్ కు పంపిస్తారని హామీ ఇచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం తొర్రూర్ మండల కార్యదర్శి ఎండీ యాకుబ్,సిపిఐ తొర్రూర్ మండల బందు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణ ఇచ్చుకో.. ఇల్లు కట్టుకో?

**రెవెన్యూ అధికారుల సాక్షిగా ప్రభుత్వ భూములు మాయం**

**పీర్జాదిగూడ సర్వేనెంబర్ 199లో అడ్డగోలుగా అక్రమ నిర్మాణాలు**

**అక్రమార్కులకు సహకరిస్తున్న మేడిపల్లి తహసీల్దార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్**

**పట్టించుకోని ఉన్నతాధికారులు**




**ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు, నాలాలు కబ్జా కాకుండా కాపాడడమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోంది. ఇందుకోసం నీరుగారిపోతోంది. మేడిపల్లి మండల పరిధిలోని పీర్జాదిగూడ సర్వే నెంబర్ 199 ప్రభుత్వ భూములు రెవెన్యూ అధికారుల కనుసన్నల్లోనే మాయమవుతున్నాం అధికారుల అండదండలతో అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు. వివరాల్లోకి వెళితే.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రాను ఏర్పాటు చేశారు. అయితే రెవెన్యూ అధికారుల తీరుతో అది**



పీర్జాదిగూడ, డిసెంబర్ 2 (క్విక్ టుడే న్యూస్): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మేడిపల్లి మండలం పీర్జాదిగూడ పరిధిలోని సర్వే నెంబర్ 199 ప్రభుత్వ భూమి ఆక్రమణలమయవుతోంది. రెవెన్యూ అధికారుల కనుసన్నల్లోనే ఈ భూమి కబ్జాలకు గురవుతోంది. ప్రభుత్వ భూములు కాపాడాల్సిన అధికారులు చేతులు తడుపుకుంటూ ఇష్టా రాజ్యాంగా ఆక్రమణదారులకు సహకరిస్తున్నారు. లక్షల్లో వేతనాలు తీసుకుంటూ ప్రభుత్వ భూములను కాపాడకుండా కబ్జాకోరులకు ధారాదత్తం చేస్తున్నారు. ఎవరు ఏమై పోతే మాకేంటి మా జేబులు నిండితే సరే అన్నట్లు వ్యవహారం నడుస్తోంది. దీంతో ఇక్కడ పుట్టగొడుగుల్లా నిర్మాణాలు వెలుస్తూ భవిష్యత్‌లో ప్రభుత్వ భూమి అంటూ లేకుండా పోతోంది. ఇటీవల సర్వే నెంబర్ 199 ప్రభుత్వ భూమిలో అలువాల బాబు అనే వ్యక్తి అక్రమంగా ఇంటిని నిర్మించడాన్ని పలువురు తహసీల్దార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ దృష్టికి తీసుకొచ్చినా ఎటువంటి చర్యలు తీసుకోలేదు. బేస్‌మెంట్ నుంచి ఫిర్యాదులు చేసినా ఎటువంటి చర్యలు తీసుకోకుండా అక్రమార్కుడికే సహకరించడం వెనుక రెవెన్యూ అధికారుల పాత్ర ఎంత ఉందో అర్థమవుతోంది. కొంతమంది ఫిర్యాదు చేయడంతో ఇంటిని ముట్టుకోకుండా కేవలం మెట్లను కొంతభాగం వరకు తొలగించినట్లు నటించారే తప్ప ఏమీ చేయలేకపోయారు. ఆతర్వాత అదేబాటలో మరికొందరు కబ్జాదారులు ప్రభుత్వ భూములపై కన్నేశారు. ఇక వీరికి రెవెన్యూ అధికారుల అండదండలు ఉండడంతో అడ్డూఅదుపూ లేకుండా నిర్మాణాలు చేపడుతున్నారు. ఈ నిర్మాణాలను ఆపాలని స్థానికులు, పలువురు ఫిర్యాదులు చేసినా పట్టించుకునే నాథుడే లేకుండాపోయారు. తహసీల్దార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ తీరుతోనే ఈ భూముల్లో అక్రమార్కులు తిష్టవేస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన అధికారులు అక్రమార్కులు వంతపాడుతూ ఈ భూములను మాయం చేస్తున్నారు. ముడుపులు ముట్టకపోతేనే అక్రమార్కులపై చర్యలు తీసుకుంటారని, ముడితే మాత్రం వారికి రక్షణ కవచంలా ఉంటూ అక్రమార్కులకు సహకరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి 199 సర్వే నెంబర్ లో అక్రమార్కులు చేపడుతున్న నిర్మాణాలను కూల్చివేసి ప్రభుత్వ భూములను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

# యథేచ్ఛగా అక్రమ నిర్మాణం

**మేడిపల్లిలోని ధరణీ కాలనీలో జోరుగా కొనసాగింపు**

**అనుమతులు లేని నిర్మాణంలో ఓ రిపోర్టర్ హస్తం?**

**టౌన్ ప్లానింగ్ టీపీఎస్ సుకన్య ఆధ్వర్యంలో అనుమతులు లేని నిర్మాణాలు!**



**మేడిపల్లి, ఏప్రిల్ 1(క్విక్ టుడే న్యూస్) :** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని ధరణీ కాలనీలో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. యథేచ్ఛగా అనుమతిని మించి ఆక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని ఫీర్యాదులు చేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ఆయా కాలనీల్లో బిల్డింగ్ నిర్మాణానికి ఒకవిధంగా అనుమతులు తీసుకోవటం.. అందుకు విరుద్ధంగా అదనపు అంతస్థుల నిర్మాణాలు చేపట్టడం పరిపాటిగా మారిందనే వాదనలు వినిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణాలపై ఎవరైనా పదేపదే ఫిర్యాదులు చేస్తే తప్ప అధికారులు చర్యలు చేపట్టడం లేదని, అదికూడా కంటితుడుపు చర్యగా అక్రమ నిర్మాణాంలో కొంత భాగాన్ని విరగ్గొట్టి టౌన్ ప్లానింగ్ సిబ్బంది వెళ్లిపోతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఆ తర్వాత కొద్ది రోజులు లేదా నెలలకు మళ్లీ యథాస్థానంలో అక్రమ నిర్మాణాలు కొనసాగుతుండడం గమనార్హం.సెట్ బ్యాక్స్ వదలకుండా భారీ ఎత్తున అక్రమ నిర్మాణాలు సాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

టౌన్ ప్లానింగ్ టీపీఎస్ సుకన్య ఆధ్వర్యంలో అనుమతులు లేని నిర్మాణాలు..

ఫీర్జాదిగూడ కార్పోరేషన్ పరిధిలో టౌన్ ప్లానింగ్ అధికారి సుకన్య ఆధ్వర్యంలో అమ్యామ్యాలు తీసుకొని అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తుందనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి.ఒకప్రక్క రాష్ట్ర ప్రభుత్వం అక్రమ కట్టడాలను నియంత్రించడానికి చూస్తుంటే కార్పోరేషన్ కు అదాయం తీసుకరావలసిన టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమార్కులతో కుమ్మకై ఆదాయాన్ని గండి కొడుతుందని ప్రజలు బాహాటంగానే విమర్శలు చేస్తున్నారు.

అనుమతులకు విరుద్ధంగా ఉంటే చర్యలు:త్రిలేశ్వర్ రావు,మున్సిపల్ కమిషనర్

అనుమతులకు విరుద్ధంగా ఎవరైనా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఆ కట్టడం మా దృష్టికి వచ్చింది.వారికి నోటీస్ లు ఇచ్చి చర్యలు తీసుకుంటాం.



RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే QUICK TODAY
బుధవారం 02 ఏప్రిల్ 2025 quicktodaynews.com


### మంత్రివర్గ విస్తరణలో

## ఎమ్మెల్సీ శంకర్ నాయక్‌కు అవకాశం ఇవ్వాలి

**- కొత్తపల్లి సైదులు**




**మిర్యాలగూడ, ఏప్రిల్ 01 (క్విక్ టుడే న్యూస్) :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లో మొదటిసారిగా ఎమ్మెల్యే కోటా కింద ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైన బహుజన సామాజిక వర్గానికి చెందిన గిరిజన ముద్దు బిడ్డ, ప్రజలందరి నోట్లో నాలుకలాగా ఉండే ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ ను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన సామాజిక కార్యకర్త, వేద న్యూస్ మిర్యాలగూడ నియోజకవర్గ ఇన్చార్జ్ కొత్తపల్లి సైదులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుజన వర్గానికి ఎప్పుడూ అందుబాటులో ఉండే నాయకుడు ఎమ్మెల్సీగా ఎన్నిక కావడం సంతోషంగా ఉందని, వారు మరిన్ని మంచి పదవులు అధిరోహించాలని, మంత్రివర్గ విస్తరణలో చోటు కల్పించాలని ఆశిస్తున్నామని అన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్క అందజేత




**శివ్వంపేట ఏప్రిల్ 1 (క్విక్ టు డే న్యూస్)**

మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రానికి చెందిన కట్టెల నాగమణి వైద్యం కోసం లక్ష రూపాయలకు ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి ఎల్ ఓ సీ అందించారు. అనారోగ్య కారణాలతో నిమ్స్ ఆస్పత్రిలో వైద్యం చేయించుకుంటున్న నాగమణి సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకోగా లక్ష రూపాయల ఎల్ ఓ సీ మంజూరైంది. కాగా ఇవాళ బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అందించారు. సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం అని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

### బగలాముఖీ శక్తిపీఠంలో

## అమ్మవారికి మహాపూజలు



శివ్వంపేట ఏప్రిల్ 1 (క్విక్ టు డే న్యూస్)
దేశంలోనే ఎక్కడ లేని విదంగా ప్రపంచంలో ఎక్కడ లేని విదంగా మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలో దాతల సహకారంతో బగలాముఖీ ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మితమై, ప్రతి నిత్యం భక్తులకు దర్శనమిస్తున్న శ్రీబగలాముఖీ శక్తిపీఠంలో బగలాముఖీ అమ్మవారికి ప్రీతిపాత్రమైన మంగళవారం ఉదయం అమ్మవారికి మహాపూజలు నిర్వహించడం జరిగినది. అమ్మవారి ఉపాసకులు, బ్రహ్మర్శి శాస్త్రులు వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో అమ్మవారిని పీతవర్ణ పుష్పాలు, పీతవర్ణ వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించి, అమ్మవారికి రుద్రయామల బగలా అష్టోత్తర నామర్చనలతో హరిద్రార్చన కార్యక్రమం నిర్వహించి, అమ్మవారికి అభిషేకం, మంగళహారతి, మంత్రపుష్పం కార్యక్రమాలను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించి, నానా విధఫలాలతో నైవేద్యం సమర్పించడం జరిగినది. తనను నమ్మిన భక్తుల ప్రతిభందకాలను తొలగించే బగలాముఖీ అమ్మవారి దర్శనం చేసుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. అమ్మవారి భక్తులకు కొడకంచి సుదర్శన్ గౌడ్ పులిహోర ప్రసాదం అందజేయడం జరిగినది.

## ఉగాది పురస్కారం అందుకున్న కవి

**నాల్లం శ్రీనివాస్**



**తొర్రూర్ ఏప్రిల్ 01(క్విక్ టుడే న్యూస్)**



పట్టణ కేంద్రంలోని కంటాయపాలెం రోడ్డులో గల స్థానిక శ్రీ వేంకకటేశ్వర స్వామి ఆలయంలో వికాస తరంగిణి సభ్యులు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో విశ్వ వాసు నామ సంవత్సర ఉగాది పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని ఆలయ ప్రధాన అర్చకులు ఆరుట్ల శ్రీకాంతాచార్యులు నిర్వహించి ఆలయానికి వచ్చిన భక్తులకు, ఉగాది పచ్చడి వితరణ పంపిణీ చేశారు. అనంతరం జరిగిన కవి సమ్మేళనంలో పాల్గొని ఉగాది పచ్చడి ప్రాముఖ్యతపై తన కవితా వినిపించి అహుతులను ఎంతగానో ఆకట్టుకున్న మహానగరంలో న్యూస్ రిపోర్టర్ కవి నాల్లం శ్రీనివాస్ ను ముఖ్య అతిథులుగా హాజరైన పట్టణ వ్యాపార ప్రముఖులు రేగురి వెంకన్న, శాలువాతో సత్కరించి అభినందించారు. అంతేకాకుండా శ్రీ వెంకటేశ్వర ఆలయ వ్యవస్థాపకులు డాక్టర్ కుందూరు రాజేందర్ రెడ్డి, డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ రామ్ నరసయ్య, ల్యాబ్ వెంకట్ రెడ్డి, బోనగిరి శంకర్, నాళ్ల కృష్ణమూర్తి తదితరు వ్యాపార ప్రముఖులు ఉగాది పచ్చడిపై అద్భుతమైన వివరణ ఇచ్చారని ప్రశంసించారు. అనంతరం శ్రీనివాస్ తో పాటు కృపాకర్ రాజు, ఇమ్మడి రాంబాబు, కస్తూరి పులిందర్, బుదారపు శ్రీనివాస్, బాతుక బుచ్చి రామయ్య, మద్దెల సుధాకర్ గౌడ్, సదాశివ, తిరుమలేష్, గుమ్మడవెల్లి మధు లను కూడ సన్మానించారు. అనంతరం కవులు పట్టణ వ్యాపార ప్రముఖులు ఈ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం నిర్వహిస్తు కవులను ఆదరిస్తున్న కళాపోషకులు, డాక్టర్ రాజేందర్ రెడ్డిని శాలువాతో సత్కరించి అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా ఆర్ట్స్ కళింగ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పొట్లూరి హరికృష్ణ సారధ్యంలో అమ్మ ప్రాముఖ్యతపై నిర్వహించిన అంతర్జాల కవి సమ్మేళనంలో పాల్గొన్నందుకు గాను పొట్లూరి హరికృష్ణ చేత కవి నాల్లం శ్రీనివాస్ ప్రశంసా పత్రం అందుకున్నారు.

### ప్రభుత్వ నిర్లక్ష్యం

# రైతులకు కష్టాలు

**తొర్రూరు ఏప్రిల్ 01(క్విక్ టుడే న్యూస్)**



రాష్ట్ర ప్రభుత్వ అవగాహన రాహిత్యం వల్ల సరియైన సమయంలో సాగు నీళ్ళు విడుదల చేయకపోవడం వల్ల పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అని ప్రభుత్వం క్షేత్ర స్థాయిలో ఎండిన పంట పొలాలు పరిశీలించి పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోయిన రైతులకు ఎకరాకు యాభైవేలు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి లు డిమాండ్ చేశారు.తొర్రూరు మండలం కంతాయపాలెం గ్రామం కస్నా తండాలో నీళ్ళ లేక పంటలు ఎండిపోయిన పంటపోలాలను బీజేపీ ప్రతినిధి బృందం పరిశీలించింది.ఈసందర్బంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డిలు సంయుక్తంగా మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారికి వ్యవసాయం మీద అవగాహన లేకపోవడం వల్ల నియోజకవర్గం లో రైతాంగం తీవ్రంగా నష్టపోతోంది అని తెలిపారు.పాలకుర్తి నియోజకవర్గం లో రైతులకు ఒకవైపు దేవాదుల మరోవైపు శ్రీరాం సాగర్ జలాలు ప్రధాన నీటివనరు అని ఎమ్మెల్యే అవగాహనా రాహిత్యం , చేతకాని తనం వల్ల సరియైన సమయంలో సాగు నీళ్ళు విడుదల చేయకపోవడం వల్ల పంటలు ఎండిపోయి నియోజకవర్గం లో రైతాంగం తీవ్రంగా నష్టపోయింది అని ఆవేదన వ్యక్తం చేశారు.శాసన సభలో పాలకుర్తి ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి ఏనాడూ రైతుల గురించి,రైతుల సమస్యల గురించి మాట్లాడలేదని ఎద్దేవా చేశారు.పాలకుర్తి నియోజకవర్గంలో పంటలు ఎండిపోయిన రైతులకు ఎమ్మెల్యే తమ సొంత డబ్బులు చెల్లించి ఆదుకోవాలని అని డిమాండ్ చేశారు.పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోతున్న రైతులకు న్యాయం చేసే వరకు బీజేపీ పోరాటం చేస్తుందని తెలిపారు.ఈకార్యక్రమంలో బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జిల్లా, మండల నాయకులు రంగు రాములు,కొలుపుల శంకర్, పల్లె కుమార్ , రచ్చ కుమార్,భాగాల నవీన్ రెడ్డి, బొచ్చు సురేష్,పైండ్ల రాజేష్, నూనె అనిల్,బి.సుధాకర్,కాగు నవీన్,,విష్ణు, కుమ్మరికుంట్ల శివ, పప్పుశెట్టి సంతోష్,గంధం రాజు,నూకల నవీన్, శీలం శ్రీనాథ్,భాస్కరా చారి, సందీప్, మహేష్, శ్రీకాంత్, నరేష్,సాగర్, తదితరులు పాల్గొన్నారు.

### మేడిపల్లిలో లబ్ధిదారులకు

## సన్నబియ్యం పంపిణీ



**మేడిపల్లి, ఏప్రిల్ 1 (క్విక్ టుడే న్యూస్):**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఉగాది నుంచి ప్రతి పేద లబ్ధిదారునికి సన్నబియ్యం అందించాలని దృఢ సంకల్పంతో సన్న బియ్యం పథకం ప్రవేశపెట్టారు. ఇందులో భాగంగా మంగళ వారం ప్రతి లబ్ధిదారుడికి "ఫోర్టిఫైడ్ సన్న బియ్యం" పంపిణీ కార్యక్రమం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి గ్రామంలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పన్నాల శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్య బలరాం, మహమ్మద్ మా, సుక్క జయేందర్, దేవి సింగ్ నాయక్, బర్రె నాగరాజు, కాటపాక కుమార్, కాటపాక భరత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.ద

### పీఎంసీ 5వ డివిజన్‌లో

## సన్నబియ్యం పంపిణీ



**పీర్జాదిగూడ, ఏప్రిల్ 1 (క్విక్ టుడే న్యూస్):**

పేద ప్రజలందరికీ సన్న బియ్యం అందజేయాలనే ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి ఉగాది పండుగ రోజు లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 5వ డివిజన్‌లోని రేషన్ షాపులో మాజీ కో-ఆప్షన్ సభ్యులు బొడిగె రాందాస్ గౌడ్, గీతా కార్మిక సంఘం పీఎంసీ చైర్మన్ దేశగోని శ్రీనివాస్ గౌడ్, గ్రామ పంచాయతీ మాజీ సభ్యులు దుబ్బాక వెంకటేష్ గౌడ్, ఆటో యూనియన్ మాజీ అధ్యక్షులు ఎర్ర నరసింహ, వరికుప్పల సత్యనారాయణ, గురుజా నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## కారుణ్య పెన్షన్లు

### అందజేసిన కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్



**విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో.(క్విక్ టుడే న్యూస్):**

79 వ వార్డు పరిధి శాసనసభ్యులు పల్లా శ్రీనివాస్, పంచకర్ల రమేష్ బాబు, ఆదేశాల మేరకు కారుణ్య పెన్షన్లు పంపిణీ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ పాల్గొని. కొత్త పెన్షన్లను ,పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షన్ తీసుకుంటూ ఇంటి పెద్ద చనిపోతే వెంటనే వారి భార్యలకు ఆ యొక్క పెన్షన్ ఇచ్చే కార్యక్రమం నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రవేశపెట్టడం చాలా సంతోషకరంగా ఉందని ఆయన అన్నారు. దీనివలన ఆ కుటుంబ వీధిన పడకుండా కాపాడిన వాళ్ళము అవుతామని ఆయన కొనియాడారు. వార్డు లో మొత్తం 7 పెన్షన్లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, నాయకులు, సుందరపు శ్రీనివాస్, దాసరి గణేష్, తదితరులు పాల్గొన్నారు.

### స్థానిక సంస్థల

## ప్రతినిధులతో నేడు జగన్ భేటీ

**రాజకీయంగా గట్టిగా నిలబడ్డ వారికి అభినందన**



**అమరావతి, ఏప్రిల్1 (క్విక్ టుడే న్యూస్):**

ఆంధ్రప్రదేశ్‌లో జడ్పీలు, ఎంపీపీలు, మున్సిపల్ కార్పొరేషన్లు.. ఇలా పలు చోట్ల అవిశ్వాస తీర్మానాలు పెట్టడం.. అందులో మెజార్టీ సాధించినవారు విజయం సాధించారు.. అయితే, కూటమి ప్రభుత్వం కేసులు, వేధింపులు, ప్రలోభాలతో కొన్నింటిని కైవసం చేసుకుందని వైసీపీ నేతలు విమర్శిస్తున్నారు.. అయితే, అధికార కూటమి పార్టీల వేధింపులను తట్టుకుని నిలబడిన ప్రజాప్రతినిధులతో మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సమావేశం కాబోతున్నారు. బుధవారం తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో.. వైసీపీకి చెందిన స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులతో జగన్ ప్రత్యేకంగా భేటీకాబోతున్నారు.. రాష్ట్రంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో పార్టీ తరపున గట్టిగా నిలబడిన ప్రజా ప్రతినిధులను ఈ సందర్భంగా అభినందించనున్నారు వైఎస్ జగన్.. కేసులు పెట్టి వేధించినా.. ఇబ్బందులను గట్టిగా ఎదుర్కొని.. పార్టీ కోసం నిలబడి పోరాడిన వారి అంకితభావాన్ని గుర్తిస్తూ ఈ సమావేశం నిర్వహించాలని వైఎస్ జగన్ నిర్ణయించారు.. ఈ సమావేశానికి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, పశ్చిమ గోదావరి, ఎన్టీఆర్, బాపట్ల జిల్లాలకు చెందిన 8 నియోజకవర్గాల్లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యులు, పార్టీ మండల అధ్యక్షులతో పాటు-, కో-ఆప్షన్ సభ్యులు హాజరుకావాలని ఇప్పటికే సమాచారం అందించారు.. ఈ సమావేశంలో భవిష్యత్ కార్యాచరణపైనా దిశా నిర్దేశం చేయనున్నారు వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి..

RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే QUICK TODAY
బుధవారం 02 ఏప్రిల్ 2025
quicktodaynews.com


# పాస్టర్ మృతిలో తప్పుడు ప్రచారం

## రాజమండ్రిలో వ్యక్తి అరెస్ట్..రిమాండ్

## పాస్టర్ మృతిపై వీడిన అనుమానాలు



**రాజమండ్రి, ఏప్రిల్1 (క్విక్ టుడే న్యూస్):**

పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై తప్పుడు ప్రచారం చేసిన వ్యక్తి అరెస్ట్ అయ్యాడు. రాజమండ్రిలోని లలితా నగర్ ప్రాంత వాసి దేవబత్తుల నాగమల్లేష్ ని అరెస్ట్ చేసిన పోలీసులు కోర్టులో ప్రవేశపెట్టారు. స్థానిక వీఆర్ఓ ఫిర్యాదు మేరకు సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్న మల్లేష్ని అరెస్ట్ చేసినట్లు రాజమండ్రి మూడవ పట్టణ పోలీసులు తెలిపారు. కోర్టులో ప్రవేశ పెట్టిన మల్లేష్ కు రిమాండ్ విధించడంతో రాజమండ్రి జైలుకు తరలించారు. ఇదిలా ఉండగా.. తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన పాస్టర్ పగడాల ప్రవీణ్ మృతిపై స్పష్టత వచ్చింది. బెజవాడలో ఉన్న 3 గంటలు ఏం చేశారనే దానిపై మిస్టరీ వీడిరది. ఈ నెల 24న ప్రవీణ్ బెజవాడ విరీదుగా రాజమండ్రి వెళ్తూ అనుమానస్పద స్థితిలో మృతి చెందాడు. దీంతో బెజవాడ నగరంలో ఉన్న 200 సీసీ టీవీ కెమెరాలను జల్లెడ పట్టిన పోలీసులు ప్రవీణ్.. విజయవాడ నగరంలో ఏం చేశాడనే విషయాన్ని గుర్తించి నివేదికను పోలీస్ కమిషనర్ (సీపీ)కి అందజేశారు పోలీసులు. విజయవాడ నగరంలో పాస్టర్ ప్రవీణ్ ఈ నెల 24న హైదరాబాద్ నుంచి రాజమండ్రి బయల్దేరుతూ గుంటుపల్లి నుంచి భవానీపురం వచ్చే మార్గంలో ఒకసారి బైకుపై నుంచి పడిపోయారు. ఈ సమయంలోనే ఆయన బుల్లెట్ హెడ్ లైట్ కూడా ధ్వంసమైంది.. ఆ తర్వాత భవానీపురంలో పెట్రోల్ బంకులో పెట్రోలు కొట్టించుకుని నగరంలో దుర్గగుడి ఫ్లై ఓవర్ విరీదుగా బెంజిసర్కిల్ ఫ్లై ఓవర్ పై ప్రయాణించి రామవరప్పాడు రింగు సెంటర్‌కు చేరుకున్నారు. రామవరప్పాడు రింగు సెంటర్‌కు చేరుకున్న తర్వాత అస్వస్థతకు గురైన పాస్టర్ ప్రవీణ్ అక్కడే ఉన్న గ్రీనరీ పార్క్ లో కూర్చున్నారు. 5.15 నుంచి 7.30 వరకు అక్కడే ఉన్న ఆయనను స్థానికంగా విధులు నిర్వర్తిస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ సుబ్బారావు వెళ్లి మంచినీరు అందించారు. పక్కనే ఉన్న టీస్టాల్ కు వెళ్లిన పాస్టర్ ప్రవీణ్ టీ తాగారు. ఇక, పాస్టర్ టీ తాగటానికి ముందు మోహం కడుక్కున్నారని టీస్టాల్ కార్మికుడు నాగార్జున తెలిపారు. ఇదే సమయంలో ప్రవీణ్ బుల్లెట్ హెడ్‌లైట్ ఊడిపోయి ఉండటంతో నాగార్జున తన హోటల్ లో ఉన్న తాడు తీసుకువచ్చి బిగించాడు. అయినప్పటికీ హెడ్ లైట్ ఊడిపోవటంతో వైరు వంటి దానితో కట్టడానికి నాగార్జున హోటల్‌లోకి, ఎస్ ఐ సుబ్బారావు తన జీపు వద్దకు వెళ్లారు.. అయితే, తిరిగి వచ్చే సమయానికి పాస్టర్ ప్రవీణ్ అక్కడ నుంచి బుల్లెట్‌తో సహా వెళ్లిపోయారు. నీరసంగా ఉన్నారని కాసేపు రెస్ట్ తీసుకుని వెళ్లాలని సూచించినా కూడా ప్రవీణ్ వినకుండా వెళ్ళిపోయాని నాగార్జున తెలిపారు. సుమారు 35 నిమిషాలపాటు- పాస్టర్ ప్రవీణ్ రామవరప్పాడు రింగు సెంటరులో ఉన్నట్టు గుర్తించారు. మొత్తం సీసీ టీవీ ఫుటేజ్ ను పోలీసులు సేకరించారు.

# వైద్యం వ్యాపారంగా మారింది

## దాని పవిత్రతను కొనసాగించాలిఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్



**విజయవాడ, ఏప్రిల్1 (క్విక్ టుడే న్యూస్):**

గతంలో పోలిస్తే.. ఇప్పుడు వైద్యం వ్యాపారంగా మారిందని ఏపీ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు.. విజయవాడలో జరిగిన ఏపీ మెడికల్ కౌన్సిల్ లో నామినేటెడ్ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ ఆరుగురు సభ్యులను నామినేటెడ్ పోస్టుల్లో ఎన్నుకున్నాం.. వారందరికీ అభినందనలు తెలియ జేస్తున్నాను... మంచి అనుభవం కలిగిన డాక్టర్లను ప్రభుత్వం ఎన్నుకుందన్నారు.. తరతరాలుగా వైద్యుల్ని దేవుడు పోల్చేవారు.. ఇదివరకు పోలిస్తే ఇప్పుడు వైద్యం వ్యాపారంగా మారిందన్న ఆయన.. డాక్టర్లు రోగులను మానవత దృష్టితో చూడాలని సూచించారు.. వైద్యవృత్తి విలువలు పల్చబడ్డాయి.. అవసరం లేకుండానే ఎక్సరేలు, సిటీ-స్కానింగ్, ఎంఆర్ఐ స్కానింగ్ లు తీస్తున్నారు.. అలాగే నార్మల్ డెలివరీ చేయడం మానేశారు.. అవసరం లేకపోయినా ఆపరేషన్ చేస్తున్నారు.. ప్రభుత్వ డాక్టర్లు గానీ.. ప్రైవేట్ డాక్టర్లు గానీ నార్మల్ డెలివరీస్ చేస్తే బాగుంటుందన్నారు.. ప్రజలు కూడా రకరకాల టెస్టులు రాస్తేనే మాకు సరిగ్గా డాక్టర్లు చూశారని అపోహలో ఉన్నారని వ్యాఖ్యానించారు మంత్రి సత్యకుమార్.. అటు-వంటి వారికి అవగాహన కల్పించాలి.. వచ్చిన పేషెంట్ ను చిరునవ్వుతో డాక్టర్లు స్వాగతం పలకాలని సూచించారు.. డాక్టర్లు సర్టిఫికెట్లను ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి రెన్యువల్ చేసుకోవాలి.. కొత్త కౌన్సిల్, ఏపీఎంసీ సర్టిఫికెట్స్ రెన్యువల్ విరీద ప్రత్యేక దృష్టి సారిస్తుందన్నారు.. ఫారెన్ రిటర్న్ మెడికల్ గ్రాడ్యుయేట్స్ ఎక్కువగా రిజిస్ట్రేషన్ చేసుకోవడం లేదు.. నేషనల్ మెడికల్ కౌన్సిల్ నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. ఏపీఎంసీ సభ్యులుగా డాక్టర్ గోగినేని సుజాత, డాక్టర్ కె.వి.సుబ్బానాయుడు, డాక్టర్ డి.శ్రీహరిబాబు, డాక్టర్ స్వర్ణగీత, ఎస్.కేశవరావు బాబు, డాక్టర్ సి.మల్లీశ్వరి ప్రమాణస్వీకారం చేయగా వారికి అభినందనలు తెలిపారు.. రాష్ట్రంలో ఆరోగ్య సంరక్షణ సేవలను మెరుగుపరచడానికి, నైతిక ప్రమాణాలను కాపాడటానికి ప్రభుత్వం కట్టు-బడి ఉందని చెప్పడానికి నిపుణులైన వైద్యులను ఏపీఎంసీ సభ్యులుగా నియమించడమే నిదర్శనం. అందరికీ నాణ్యమైన వైద్య సేవలు అందించడానికి కృషి చేయాలని, వైద్య రంగాన్ని ఆదర్శనీయంగా నిలపాలని కొత్తగా ప్రమాణస్వీకారం చేసిన సభ్యులను ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ కోరారు..

# కాకాణికి హైకోర్టులో చుక్కెదురు

## మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమన్న హైకోర్టు

**అమరావతి, ఏప్రిల్1 (క్విక్ టుడే న్యూస్):**

తెల్ల రాయి అక్రమ రవాణాకు సహకరిస్తున్నారని మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డిపై నమోదు చేసిన కేసులో తొందరపాటు చర్యలు చేపట్టకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని ఏపీ హైకోర్టు తేల్చి చెప్పింది.. ఈ కేసులో కాకాణి ఏ 4గా ఉన్నారు.. పోలీసులు రెండుసార్లు నోటీసులు ఇచ్చినా.. కాకాణి సహకరించటం లేదని ప్రభుత్వం.. హైకోర్టుకి తెలియజేసింది.. ఆయనపై ఎస్సీ, ఎస్టీ కేసు కూడా నమోదు చేసినట్టు- కోర్టులో మెమో ఫైల్ చేసింది.. అయితే, హైదరాబాద్ లో ఉన్న కారణంగా పోలీసు విచారణకు హాజరు కాలేకపోయారని కాకాణి తరపున న్యాయవాది కోర్టుకు తెలిపారు.. పూర్తి వివరాలు సమర్పించాలని పోలీసులను ఆదేశించిన న్యాయస్థానం.. తదుపరి విచారణ గురువారానికి వాయిదా వేసింది.. అయితే, పోలీసులు రెండో నోటీసులు జారీ చేసిన.. వరుసగా రెండో రోజూ కూడా పోలీసు విచారణకు డుమ్మా కొట్టిన మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి.. ముందస్తు బెయిల్ కోసం.. మరోవైపు.. కేసు క్వాష్ చేయాలంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. కాకాణిపై తొందరు పాటు- చర్యలు తీసుకోకుండా మధ్యంతర ఆదేశాలు ఇవ్వలేమని హైకోర్టు పేర్కొంది.. పొదులుకూరు పోలిసులు నమోదు చేసిన కేసులో ముందస్తు బెయిల్, క్వాష్ పిటిషన్లు దాఖలు చేయగా.. విచారణ జరిపి తొందరపాటు చర్యలు తీసుకోకుండా మధ్యంతర ఆదేశాలు ఇవ్వలేమని స్పష్టం చేసిన న్యాయస్థానం.. వివరాలు సమర్పించాలని పోలీసులకి ఆదేశాలు జారీ చేస్తూ.. తదుపరి విచారణ ఎల్లుండికి వాయిదా వేసింది.

# గ్రావెల్ మాఫియా

# ముఠా వెనకాల గేమ్ చేంజర్

**-కాపల కాస్తున్న పసుపు కుంకుమ, ఎర్ర కుంకుమ**

**-వీరికి అండగా నిలిచిన కాకి చొక్కా**



**విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో(క్విక్ టుడే న్యూస్):**

అనకాపల్లి జిల్లా పరవాడ మండలాల్లో భారీగా గ్రావెల్ మాఫియా ముఠా మరింతగా చెలరేగిపోతున్నారు. కనీసం పట్టించుకునే నాధుడు లేరు ఎవరికి వారే యమునా తీరు వెంకన్న స్వామినీ కొలిచే కొద్ది వజ్రలు రాలుతూనే ఉంటాయి. అలాగే ఈ కొండలు తవ్వే కొద్ది కాసులు విరజల్లుతూనే ఉంటాయి. ఎవరి వాటా వారికి సూట్ కేస్ రూపం గా అందజేస్తున్నారు. చిక్కడు దొరకడు సినిమా చూపిస్తున్న ముఠా. పులిని పట్టుకోకుండా. వేటగాడు చుట్టూ కాపల ఉంటాడు. అదే ఇక్కడ జరుగుతుంది. రాత్రి అయితే చాలు ఈ మాఫియా ముఠా యుద్ధానికి సైన్యముల బయలుదేరుతారు. వీరికి అండగా. పసుపు కుంకుమ. ఎర్ర కుంకుమ. అండగా నిలుస్తారు. పసుపు కుంకుమ అధికారుల్ని వెనక్కు పంపించేస్తుంది. అదే ఎర్ర కుంకుమ. అడ్డు వచ్చేవాణ్ణి రక్తసింధూరం చూపిస్తుంది. ఇంకేముంది ఈ హవాలా ముఠా. ఒక గేమ్ చేంజర్ లాగా వ్యవహరిస్తున్నారు. ఈ ముఠాకి అడ్డు ఆపు లేదు. వీరికి అందరూ కాపలా ఉండడం వల్ల చల రేగిపోతున్నారు. ఎట్టకేలకి అధికారులకు మూడు రోజులు సెలవు కావడంతో. మరింతగా చెలరేగిపోయిన ముఠా. మరొకపక్క కూడా కాకి చొక్క యంత్రాంగం కూడా సపోర్ట్ ఉండడంవల్ల. ఈ ముఠాకి భయం అనేది పోయింది. అధికారులు మాత్రం ఈ రెండు రోజులు ఉగాది రంజాన్. బాగా కలిసొచ్చాయి. మరింతగా మీరు తవ్వు కోవచ్చు మీ జోలికి ఎవరూ రారు అని ముఠాకు సూచన తెలిపిన అధికారులు రక్షణ యంత్రాంగం శాంతి భద్రతల రక్షణ కార్యాలయనీకి నెలవారీగా ఇచ్చే పెన్షన్లు డబ్బులు స్టేషన్లో ఉండడంతో భద్రత ఏర్పాటుగా చేశారు. మరికొందరు సెలవులో ఉన్నారు. నైట్ బీట్ రౌండ్స్ పెట్రోలింగ్. వెహికల్ కూడా కాస్త కోస్తా తిరిగి. హాయిగా ఒక చోట నిద్రపోతుంది. తెల్లారసరికి టైం ప్రకారం కళ్ళు తెరుచుకొని. కొయ్యరే కోయ్ కోయ్ అంటే. అలర్ట్ గా ఉండండి నేను వచ్చాం అని తెలుపుతుంది. మరొకపక్క బొగ్గులారి నుంచి వచ్చిన సూట్ కేస్ కి రక్షణ అధికారికి బాగా వంట పట్టింది. అందుకే పట్టించుకోలేదు. ఈ అధికారి పసుపు కుంకుమ. ఏం చెప్తే అదే చేస్తాడు. సెటిల్మెంట్లు గాని ఆయన అనుచరులు గాని వెహికల్స్ గాని ఏం వచ్చినా సరే పట్టించుకోవద్దు. నీకు నెక్స్ట్ ప్రమోషన్ నేను ఇస్తాను. అందుకే ప్రమోషన్ గురించి ఈ స్టేషన్ అధికారి పసుపు కుంకుమ ఏం చెప్తే అదే చేస్తాడు ఈ అధికారి. ప్రభుత్వం ఇంకేముంది ప్రభుత్వం ఇచ్చిన జీతం ఏమి సరిపోతుంది. అడ్డగోలుగా సంపాదిస్తేనే కదా పైకి ఎదగలం. ఒక స్టేజిలో కైనా రావాలంటే ఏదోలా సంపాదించాలి. ఇదే ఏమైనా మన శాశ్వతమా ఈరోజు ఉంటాం రేపు వెళ్ళిపోతాం. ఇప్పుడు సంపాదించుకోకపోతే ఇంకెప్పుడు సంపాదించుకోవాలి. మన ఫ్యామిలీ ని ఎలా పోషించుకోవాలి. అడ్డదారులు తొక్కాలి కదా! ఇది గేమ్ చేంజర్ ఆలోచన. ఎవరైనా ప్రశ్నించి మాట్లాడితే మన చేతిలో లాండ్ ఆర్డర్ ఉంది లేనిపోని కేసులు పెట్టి ఇరికించొచ్చు. అయినా మన జోలికి ఎవడు వస్తాడులే. ఉన్నతాధికారుల వాటా కూడా ఇచ్చేస్తున్నాం కదా! మల్ల ఎవడు ఆపేది. పుష్ప కంటే డేంజరస్ నేనే కదా.సామెత!” ఉంది. పతివ్రత ఇల్లాలు తన భర్తకు తెలియకుండా ఎన్నో తప్పులు చేస్తుంది. భర్తకు వచ్చేసరికి నేను పతివ్రతని నేను ఏ తప్పు చేయలేదని. నంగనాచి కబుర్లు చెప్తుంది. అదే సామెత/: స్తోత్రం!సమాజ చెడ పురుగులు మాయ చేసి భుజాలపై చేయి వేసి తన సొంత అన్నదమ్ముల్లాగా తన అవసరాల కోసం వాడుకుంటున్న పొలిటిషన్స్ లీడర్స్. అవసరం తీరిపోయాక అన్నా నాకు ఈ సహాయం కావాలని వెళ్తే. ఎవరో గుర్తు తెలియని వ్యక్తిలా చూస్తారు. ఈనాటి రాజకీయం. మనలో మార్పు లేనప్పుడు రాజకీయంలో మార్పు ఎక్కడ ఉంది. రాజకీయ నాయకుడు హుందాతనం పెరుగుతూనే ఉంది గాని తగ్గడం లేదు. మనం చేసే తప్పు కన్నా వాడు చేసే తప్పులు ఎన్నో మిన్న. యువజన నాయకులు ఈ భూమికి వెలుగు నిచ్చే సూర్యుల్లాంటివారు.నాకు నేనే పోటీ నాకు ఎవ్వరూ పోటీ లేరు సాటే రారు నేను చెప్పినట్టే ట్రెండ్ సమాజంలో నడిపిస్తారు.నేను చేసేదే వేదం వాతావరణం వేడెక్కితే వాన కరిగిపోతుంది. నేను ఆకాశంలో అంటోని ఉరుముచిన మెరుపు వచ్చిన పిడుగు వచ్చిన నా ముందు వచ్చిన నేనే ఉంటా.పేదవాడి లాంటివాడు ఎవరైనా సరే ఆదరిస్తా అని పిచ్చి పిచ్చి డైలాగులు వాడి ప్రజలను మోసం చేస్తున్నారు. స్పీచ్ ఇచ్చినాక నాకు తిక్కలా లేస్తుంది నీ ఎవ్వరి మాట లెక్క చేయను ఎందుకంటే నేను పొలిటికల్ పొలిటికల్ లీడర్ నీ. ఎంతోమంది ఉన్నతాధికారులు నా వెంట నేను ఏసుకున్న కండగా ఉండటంవల్ల రోజురోజుకీ అరాచకాలు పెరుగుతున్నాయి. ఈయన చెప్తే ఒక రూల్ ఉండకపోతే ఇంకో రూల్ శవానికి సంకెల్లాగా ఎరా వేస్తున్నారు. ఇదే ప్రజాస్వామ్యమా చట్టం పిల్లి మ్యామ్ మ్యామ్ అరిస్తేనే చట్టమా. భూములు మీరు సొంత భూముల కాజేస్తున్న రాక్షస రాబందులు.

# పేదల కడుపు

# నింపడమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం







**ప్రజల చిరకాల వాంఛ కాంగ్రెస్ రాకతో నెరవేరిన సన్న బియ్యం కల**

**పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

**తొర్రూర్ ఏప్రిల్ 01(క్విక్ టుడే న్యూస్)**

రెక్కాడితే గాని డొక్కాడని బడుగు బలహీన వర్గాలకు ప్రభుత్వం చౌక దుకాణం ద్వారా గత ప్రభుత్వాలు దొడ్డు బియ్యాన్ని అందించి చేతులు దులుపుకున్నాయే తప్ప అవి ఎంతవరకు వినియోగం అవుతున్నాయి అనే ఆలోచనను పక్కదారి పట్టించి ఊకదంపుడు ఉపన్యాసాలతో పబ్బం గడుపుతున్నాయని పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి ఆరోపించారు.గత ప్రభుత్వం దొడ్డు బియ్యాన్ని అందించిన అవి పేద ప్రజలకు ఏనాడు ఉపయోగం లేకుండా పక్కదారి పట్టేవే తప్ప ఒరిగిందేమీ లేదని అన్నారు. ఈ సందర్భంగా ప్రజల చిరకాల వాంఛను సీఎం రేవంత్ రెడ్డి నెరవేర్చి సన్న బియాన్ని అందించడం సర్వత్ర అభినందనలు వెల్లువెత్తుతున్నాయని తొర్రూర్ మండలం లోని నాంచారి మడూరు గ్రామంలో చౌక దుకాణం లో సన్న బియ్యందపంపిణీ కార్యక్రమాన్ని ప్రారం భించారు.. అంతేకాకుండా మాది మాటల ప్రభుత్వం కాదని చేతలు చేసి ప్రశంసలు అందుకునే ప్రజా ప్రభుత్వం అని ప్రజల సంక్షేమాన్ని కోరుకునే అసలు సిసలైన ప్రజా ప్రభుత్వమని వారు అన్నారు. అధికారంలోకి వచ్చిన అన్నది కాలంలోనే గృహ జ్యోతి,మహాలక్ష్మి పథకం వంటి పథకాలతో ప్రజల హృదయాలను చెరగని ముద్ర వేసుకున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వంకే దక్కుతుందని అన్నారు.సన్న బియ్యం పంపిణీ ద్వారా వారి కుటుంబాలలో ఆనందం నింపాలని గొప్ప ఉద్దేశం అని అన్నారు.నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించాలని లక్ష్యంతో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలతో పాటుగా ఈ బీసీ వారికి కూడా రాజీవ్ యువ వికాస్ పథకాన్ని స్వదినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ పథకాన్ని ఏప్రిల్ 14వ తేదీ వరకు ప్రభుత్వంపొడిగించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతి నిధులు, ప్రభుత్వ అధికారులు,రేషన్ డీలర్లు, మండల నాయకులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,స్థానిక ప్రజాప్రతినిధులు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు..